# ఈవారం శృంగారకథ

# పతివ్రత

## - హిమజా రమణ

ఆషాడీలక్స్‌లో 'అభిసారిక' సినిమా చూసి బయటికొచ్చాను.

రాత్రి తొమ్మిదిన్నరయింది. కార్తీక మాసపు చలిగాలి విజృంభిస్తోంది. బస్‌స్టాప్ దగ్గరకొచ్చి సిటీబస్ కోసం వెయిట్ చేస్తూ సిగరెట్ వెలిగించి తలెత్తాను. నాముందు ఓ బుల్లి మారుతీకారొచ్చి ఆగింది.

"హల్లో..." స్టీరింగ్ ముందు కూర్చున్న ఆమె పలుకరించింది.

స్లీవ్‌లెస్ జాకెట్, పలుచని ఉల్లిపొర చీర, పెదవులకు దట్టమైన లిప్‌స్టిక్, ముఖానికి బాగా అద్దిన పౌడర్‌తో చక్కగా అలంకరించుకుంది. ఆమె ముఖంలో చిరునవ్వు. కారులో ఆమె ఒక్కతే వుంది.

ముందు గుర్తుపట్టలేక పోయాను కానీ తర్వాత గుర్తుకు వచ్చింది. ఆమె మిసెస్ సక్సేనా?

"హల్లో..." అన్నాను నవ్వుతూ.

"ఏమిటీ? ఎప్పుడొచ్చావ్? అసలేంజేస్తున్నావ్? ఇక్కడున్నావేం?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించేసింది.

'ఈరోజే వచ్చాననీ, ఫలానా చోట లెక్చరర్‌గా పనిచేస్తున్నానని, యూనివర్సిటీలో స్పాట్ వాల్యూషన్ మంచే వచ్చాననీ చెప్పాను. ఆఖరిగా పిక్చర్ చూసి మెస్‌కి పోతున్నానని కూడా చెప్పాను.'

"అంత అర్జెంటుగా ఎక్కడికి పోతావ్‌గానీ ముందుకారెక్కు. అలా తిరుగుతూ మాట్లాడుకుందాం చాలా కాలానికి కన్పించావ్..."

అంటూ ఫ్రంట్‌డోర్ తీసింది. అవును మూడు సంవత్సరాలయింది నేనీ ఊరు విడిచిపెట్టి. ఇక్కడ ఎమ్మే పూర్తి చేసి వెళ్ళింతర్వాత ఇదే రావడం. నాక్కూడా కాసేపలా తిరగాలనిపించి కారెక్కాను.

మిసెస్ సక్సేనా కారు నెమ్మదిగా డ్రైవ్ చేస్తోంది. ఆమె రాసుకున్న ఫారిన్ సెంట్ మంచి సువాసన వెదజల్లుతోంది.

"దూరాన్నుంచి చూసి అసలు నువ్వో కాదో అనుకున్నాను. అప్పట్లో హేండ్సమ్‌గా వుండేవాడివి. కానీ ఇప్పుడింత సన్నగా తయారయ్యావ్. దగ్గరగా వస్తేనేగానీ నిన్ను గుర్తుపట్టలేకపోయాను." అంది నా ముఖంలోకి ఓమారు చూసి.

నేను నవ్వి ఊరుకున్నాను.

"పెళ్ళయిందా?" అడిగింది.

అయిందన్నాను.

"పిల్లలా?" మళ్ళీ అడిగింది. 'లేరని' చెప్పాను.

"అప్పుడే ఎందుకులే. బోర్ అసలు నన్నడిగితే పెళ్ళయిన వెంటనే పిల్లలు పుడితే లైఫ్‌ని ఎంజాయ్ చెయ్యడానికుండదు. వాళ్ళే మెయిన్ అబ్‌స్టికిల్స్."

మిసెస్ సక్సేనాకో కొడుకుండేవాడు అప్పుడా బాబుకు మూడేళ్ళు. మళ్ళీ పుట్టారో! లేదో! అదే అడిగానామెను.

"వాడు పుట్టిం తర్వాత సంవత్సరంపాటు పెద్ద బోర్‌గా బ్రతికాను. తెలిసి మళ్ళీ అటువంటి తప్పు చేస్తానా?" అంది నవ్వుతూ.

మిసెస్ సక్సేనాతో పరిచయం నేను ఎమ్మే చదువుతుండగా అయింది. అప్పుడామె మా డిపార్టుమెంటులో రిసెర్చిలో జాయినయ్యింది. భర్త పెద్ద ఆఫీసర్. బోరుకొడుతుంటే రిసెర్చిలో జాయినయ్యిందట. ఎప్పుడూ ప్రొఫెసర్లూ, రీడర్ల చుట్టూ తిరిగేది. రోజూ చాలా అందంగా తయారై కారులో వచ్చి కాస్సేపు డిపార్టుమెంటులో కూర్చుని ఇంటికి వెళ్ళిపోయేది. నాతో చాలా ఫ్రండ్లీగా వుండేది. అప్పుడప్పుడూ మేమిద్దరం కలసి కాఫీ తాగేవాళ్ళం. అప్పుడెలా వుందో ఇప్పుడూ అలానే వుంది.

"మిస్టర్ సక్సేనా లేరా?" అనడిగాను. నా ప్రశ్నకు పకపకా నవ్వింది.

"సర్లే! ఆయన గురించేనా నువ్వడిగేది? నాతో ఎందుకుంటాడు. బాగా తాగి ఏ బార్‌లోనో లేకపోతే దేని పక్కనో పడుంటాడు. ఇంట్లో బోర్ కొడుతుంటే అలా క్లబ్‌కెళ్ళాను. అక్కడ సరైన కంపెనీ లేక బోర్‌కొడితే బయలుదేరాను. లక్కీగా నువ్వు కనిపించావ్..."

కారు నెమ్మదిగా పోతోంది. బయటినుంచి గాలి బాగా వీస్తుందేమో ఆమె అందమయిన కురులు నుదుటిమీద పడి అల్లరి చేస్తున్నాయి. ఓ చేత్తో స్టీరింగ్ పట్టుకుని, రెండో చేత్తో సవరించుకుంటోంది.

"ఇటెక్కడికి?" అడిగాను. కారు మెయిన్ రోడ్‌లోంచి ఎడమ ప్రక్క స్ట్రీట్‌లోకి వెళుతుంటే.

"మా ఇంటికి."

"ఎందుకు?"

"ఎందుకంత కంగారు పడతావ్? చాలా చాలానికి కనిపించావ్. మా ఇంట్లో కూర్చుని కబుర్లాడుకుందాం. కనీసం నిన్నిరోజు డిన్నర్‌కైనా తీసుకెళ్ళకపోతే ఎలా చెప్పు? డిన్నర్ తీసుకుని వెళుదువుగాని. నీకు బస్ దొరకదనుకుంటే నేనే నిన్ను హాస్టల్ దగ్గర డ్రాప్ చేస్తాను." నవ్వుతూ చెప్పింది. ఆ నవ్వులో నన్ను కట్టిపడేసే మంత్రం వుంది.

ఇప్పుడు హాస్టల్‌కి వెళితే చల్లారిపోయిన భోజనం పెడతారు. తెల్లారితే పేపర్ వాల్యూషన్ మొదలు పెట్టాలి. పదిరోజులదాకా రెస్ట్ దొరకదు. ఈరోజు మిసెస్ సక్సేనాతో సరదాగా గడిపే అవకాశాన్ని వదులుకోదల్చుకోలేదు.

మారుతీకారు ఓ పెద్ద బంగళా ముందాగింది. గూర్ఖా వచ్చి గబగబా గేట్ తీసాడు. కారుని లోపలకు పోనిచ్చింది.

★ ★ ★ ★ ★ ★

చాలా విశాలమయిన గదులున్న భవంతి. సోఫాసెట్లు ఖరీదయినవి నీట్‌గా అమర్చివున్నాయి. గోడలకు మోడన్ పెయింట్స్ అందంగా అలంకరించబడివున్నాయి.

"పద పైకి వెళదాం..." అంటూ మెట్ల దగ్గరకు నడిచింది.

నేను మౌనంగా ఆమెననుసరించాను. సరాసరి ఆమె బెడ్ రూముకి తీసుకెళ్ళింది. ట్యూబులైట్ వెలుగులో ఆ గది ఇంకా అందంగా కనిపించింది. డబుల్‌కాట్ దానిమీద డన్‌లప్ స్పాంజి పరుపు నాలుగు కుర్చీలు వాటి మధ్య టీపాయ్. గదిమూలగా ఓ టేబుల్ దానిపైన విడియోకాన్ కలర్ టి.వి, వి.సి.ఆర్ ప్రక్కనే గోద్రెజ్ ఫ్రిజ్., టేప్‌రికార్డర్. వీటితో ఆ గది చాలా ఖరీదయినదన్న విషయం గుర్తుకొస్తోంది.

"కూర్చో..." అంది తనొక కుర్చీలో కూర్చుంటూ.

"మీ బాబేడీ?" అనడిగాను.

"వాడ్ని హాస్టల్లో చేర్పించేసాను..."

అంటూ కాలింగ్‌బెల్‌ని నొక్కి బోయ్‌ని పిలిచి


"మా ఇద్దరికీ మీల్సు ఇక్కడికే తీసుకురా" అని చెప్పింది.

అతనెళ్ళిపోయాడు.

"డ్రస్ ఛేంజి చేసుకొస్తాను. కాస్సేపు కూర్చో ..."

అనేసి ప్రక్కనే వున్న మరో గదిలోకి వెళ్ళింది. నేను టీపాయ్ మీదున్న వీక్లీ అందుకున్నాను. ఇంతలో బాయ్ వంట మనిషి సహాయంతో భోజనం సరంజామా అంతా టేబిల్ మీద సర్ది వెళ్ళిపోయాడు.


"బోరు కొడుతోందా?" అంటూ వచ్చింది మిసెస్ సక్సేనా పదినిముషాల తర్వాత. తలెత్తి ఆమెవంక చూశాను. ఆమె వేషం పూర్తిగా మారిపోయింది. జుట్టంతా వదులుగా భుజాల మీద వుంది. ముఖానికి బాగా పౌడరు అద్దింది. పలుచని నైటీలోనుంచి కట్ డ్రాయరు, బ్రా క్లియర్‌గా కన్పిస్తున్నాయి.



బలమైన తొడలు... ఎత్తయిన వక్షోజాలు నా నరాలన్నీ ఒక్కసారిగా బిగుసుకుని సడలాయి. నైటీలోంచి ఆమె లోతయిన నాభి... అస్పష్ట స్పష్టంగా... ఒళ్ళు మన్నగా మెరుస్తోంది.

ఆమె వయసు ముప్పయి వరకూ వుండొచ్చు. అంటే నాకన్నా రెండేళ్ళు పెద్ద. కానీ అంత వయసున్నదానిలా కనిపించదు. కొత్తవాళ్ళెవరైనా పాతికేళ్ళుంటాయనుకుంటారు.

ఆమే దృష్టి మరల్చుకుని పుస్తకం వంక చూస్తున్నానన్నమాటే గాని మనస్సంతా ఆమె శరీరం మీదే వుంది.




“భోజనం చేద్దామా?” అంది.

నేనేం మాట్లాడలేదు. ఆమె లేచి ఫ్రిజ్ లోంచి ‘మెక్‌డొవెల్ విస్కీ’ బాటిల్ బయటకు తీసి నాముందున్న టీపాయ్ మీద పెట్టింది. రెండు గ్లాసులు. రెండు బాటిల్స్ కూల్ వాటర్. రెండు జీడిపప్పు ప్లేట్స్.

టేప్‌రికార్డర్ ఆన్ చేసింది. ఇళయరాజా సంగీతంలోంచి పాటలు వస్తున్నా. ఈమధ్య నాకు మందు అలవాటు బాగా తగ్గిపోయింది. చదువుకునే రోజుల్లో అప్పుడప్పుడు ఫ్రెండ్స్‌తో తాగేవాడిని. పెళ్ళయి ఉద్యోగంలో చేరిన తర్వాత దాదాపు మానేశాను.

బాటిల్ ఓపెన్ చేసి రెండు గ్లాసుల్లోనూ పోసింది. తనోగ్లాసు తీసుకుని నాకో గ్లాసు ఇచ్చింది. అలవాటు తప్పినా వదలాలనిపించలేదు. సిగరెట్ తీసి వెలిగించా, ఆమె కూడా వెలిగించుకుంది. కబుర్లు చెప్పుకుంటూ మూడు రౌండ్లు పూర్తి చేశాము.

ఒళ్ళంతా ఏదో తిమ్మిరిగా వుంది. కడుపులో వున్న ద్రవం మంచి హుషారిస్తోంది. నేను లేచాను. కానీ నిలబడలేక తూలి పడిపోయాను. ఆమె నన్ను గట్టిగా పట్టుకుంది. ఆమె నాకు బాగా దగ్గరగా వుంది. ఆమె చేతి స్పర్శ నాలో కోర్కెల్ని రేపుతోంది.

ఆమె మెత్తని ముడుతలుపడిన నడుముచుట్టూ చేయివేసి దగ్గరకు లాక్కుని ముఖం మీద సిగరెట్ పొగ ఊదాను.

“ఏమిటీ అల్లరి?” అంటూ నాకళ్ళలోకి నవ్వుతూ చూసింది.

ఆమె కళ్ళు మత్తుగా వున్నాయి.

“నువ్వెంత అందంగా వున్నావో తెలుసా?”

“ఇంతసేపటికి గుర్తుకొచ్చిందా నా అందం...” అంది కొంటెగా.

నాలో ధైర్యం పెరిగింది. ఆమె పెదాలపై గట్టిగా ముద్దు పెట్టుకున్నాను. ఆమె కూడా నన్ను గట్టిగా చేతుల్తో చుట్టేసింది.

“ఇప్పుడు మిస్టర్ సక్సేనా వస్తే?”

“ఇష్... ఇప్పుడతని మాటెందుకు? ఇంటి కొచ్చినా మెట్లెక్కి పైకొచ్చే ఓపికుండదు. హాల్లో సోఫాలో పడుంటాడు.”

అంటూ ఒక చేత్తో నన్ను వాటేసుకొని, రెండో చేత్తో గోడకున్న స్విచ్‌బోర్డ్‌ని తడిమి ట్యూబు లైటార్పి ఎర్రని బెడ్ లైట్ వేసింది. నన్ను పొదివిపట్టుకునే నాతో బాటుగా మంచం దగ్గరకు నడిచింది. మెత్తని పరుపు మా ఇద్దరికీ స్వాగతం పలికింది.

* * * * * *

హఠాత్తుగా మెలకువ వచ్చి లేచాను. తలంతా దిమ్ముగా వుంది. టైము చూస్తే రెండయింది. బెడ్‌పైన మిసెస్ సక్సేనా నగ్నంగా పడుకుని మంచి నిద్రలో వుంది. బెడ్‌లైటు కాంతికి ఆమె బలిసిన తొడలు మెరుస్తున్నాయి. లేచి ఆమెపై దుప్పటి కప్పాను.




“రెండు నిముషాల్లో పన్ను పీకడానికి ఫీజు వంద రూపాయలా?” ఆశ్చర్యంగా అడిగాడు పేషెంట్.

“లేకపోతే ఒక గంట సేపు నెమ్మదిగా పీకుతాన్లే రెండు వందలిస్తావా?” అడిగాడు డెంటిస్ట్.

— భమిడిపాటి వెంకటేశ్వరరావు, రుద్రారం

ఇప్పుడామెను లేపడం అనవసరం. లేపినా నన్నింక వెళ్ళనివ్వదు. భోజనం చేయలేదేమో ఆకలిగా వుంది. టేబిలు మీద మాకని సర్దినవి అలానే వున్నాయి. ఆకలిగా వున్నా నాకేమీ తినాలనిపించలేదు. కొంచెం మజ్జిగ తాగేసరికి మత్తుకొంచెం దిగినట్లనిపించింది.

సిగరెట్టు వెలిగించుకుని బట్టలు సరిచేసుకుని గదిలోంచి బయటకు వచ్చి మెట్లు దిగాను. హాల్లో సోఫాలో మిస్టర్ సక్సేనా అడ్డంగా పడుకుని నిద్రపోతున్నాడు. అతని కాళ్ళకున్న షూస్ ఒంటికున్న సూటు అలానే వున్నాయి. అతణ్ణి చూస్తే జాలేసింది.

నెమ్మదిగా బయటకొచ్చాను. బయటంతా చీకటిగా వుంది. కొంచెం దూరం నడిచేసరికి రిక్షా కనబడింది. గాంధీచౌక్ వరకూ పోతే అక్కడి నుంచి నడిచి వెళ్ళొచ్చని వాణ్ణి పిలిచి రిక్షా ఎక్కి పోనిమన్నాను. ముసలాడు కావడం వల్ల రిక్షా నెమ్మదిగా తొక్కుతున్నాడు. స్ట్రీటు లైట్లు మినుకు మినుకు మంటున్నాయి.

అలా కొంత దూరం వచ్చేసరికి రోడ్డు ప్రక్కనున్న గుడిసెల దగ్గర ఏదో గొడవగా వుంది. పోలీసులు కొంతమంది ఆడవాళ్ళని మగవాళ్ళని పట్టుకుని రోడ్డు మీదకు తీసుకువచ్చారు.

“ఏమిటా గొడవ?” రిక్షావాడినడిగాను.

“రయిడింగయ్యింటుంది బాబూ...” అన్నాడు రిక్షా ముసలాడు.

స్ట్రీట్ లైటు వెలుగులో వాళ్ళని పరికించి చూశాను.

ఇద్దరు పోలీసులున్నారు. వాళ్ళని బ్రతిమాలుతూ కొంత డబ్బు ముట్టజెప్పి మగవాళ్ళు వెళ్ళిపోతున్నారు. ఆడవాళ్ళు మాత్రం మిగిలారు.

చిక్కి శల్యమైన అస్థిపంజరాల్లా వున్న నల్గురాడవాళ్ళు వ్యభిచారం చేస్తూ దొరికిపోయిన నికృష్ట జీవాలు.

“ఊ... నడవండి” అంటూ లాఠీ లాడించారు రక్షకభటులు. వాళ్ళ వెంట నడిచారు నల్గురు.

నాకు మిసెస్ సక్సేనా గుర్తుకొచ్చింది.

ఆమెకూ వీళ్ళకూ తేడా ఏమిటి? ఇద్దరూ స్త్రీ జాతికి చెందిన వాళ్ళే. ఇద్దరూ వ్యభిచారం చేస్తున్న వారే. కొవ్వెక్కిన శరీరాన్ని చల్లార్చుకోడం కోసం సక్సేనా నాతో వ్యభిచరించింది. కడుపు మంట చల్లార్చుకుంటూ, వ్యభిచారం వృత్తిగా వీళ్ళు వ్యభిచరిస్తూ దొరికిపోయారు.

చచ్చిన తర్వాతేమో గానీ. బ్రతికున్నంతకాలం మిసెస్ సక్సేనా పతివ్రతగానే చెలామణి అవుతుంది. వీళ్ళయితే పతితలుగా ముద్రవేసి కోర్టు బోనులో నిలబెడుతుంది.

నా బుర్ర తిరిగినట్లయింది. ఒక విధంగా చూస్తే నేనూ పతితుడనే ననిపించింది.